

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

# నిజామాబాద్ కామారెడ్డి



శనివారం 23 నవంబర్ 2024 4 పేజీలు

## నిబంధనలు తుంగలో తొక్కి

# అడ్డగోలుగా నిర్మాణాలు

- అనుమతులు లేకున్న నిర్మిస్తున్న భవనాలు
- గతంలో పనిచేసిన అధికారుల నిర్వాకం
- అనుమతులు లేని నిర్మాణాలను కూల్చివేసేనా !!



**సూర్య బీర్కూర్**

బీర్కూరు మండల కేంద్రం దినదినాభివృద్ధి చెందుతుంది. బీర్కూర్ నుంచి మహారాష్ట్రకు వెళ్లే దారితో పాటు బిచ్కుంద, మద్నూర్ వైపు నుంచి వచ్చే వారికి బీర్కూర్ మంజీరా నదిపై బ్రిడ్జి నిర్మించడంతో బీర్కూరుకు వచ్చి పోయే వారి సంఖ్య ప్రతిరోజు పెరుగుతూనే వస్తుంది. దీంతో బీర్కూర్ మండల కేంద్రం ఇటు బాన్సువాడ నుంచి వచ్చి పోయే వారితోపాటు అటువైపుగా వస్తున్న వారితో సందడి నెలకొంది. దీంతోపాటు డబుల్ రోడ్డు, సెంట్రల్ లైటింగ్ డివైడర్ల పనులు కొనసాగుతున్నాయి. దీంతో బీర్కూరు మండల కేంద్రంలో భవన నిర్మాణాలు సైతం జోరుగానే కొనసాగుతున్నాయి. భవనాలను నిర్మించే వారు ఎలాంటి అనుమతులు లేకుండా, నిబంధనను తుంగలో తొక్కి నిర్మాణాలు చేపడుతున్నారు. గతంలో పనిచేసిన అధికారుల నిర్వాకం వల్ల అక్రమ కట్టడాలు జోరుగా కొనసాగుతున్నాయి.

2లో..

## జిల్లాలో 3.5 లక్షల మెట్రిక్ టన్నుల

# ధాన్యం సేకరణ

- రైతుల ఖాతాల్లో బోనస్ డబ్బులు జమ
- కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు వెల్లడి

**సూర్య, నిజామాబాద్ బ్యూరో**

ఖరీఫ్ –2024 సీజన్ కొనుగోలు కేంద్రాల ద్వారా జిల్లాలో ఇప్పటి వరకు 3.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించడం జరిగిందని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. డిసెంబర్ మొదటి వారంలోపు కొనుగోళ్లు పూర్తయ్యే అవకాశాలు ఉన్నాయని ఆశా భావం వ్యక్తం చేశారు. నందిపేట మండల కేంద్రంతో పాటు డొంకేశ్వర్ గ్రామంలో సహకార సంఘాల ఆధ్వర్యంలో నిర్వహి స్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ శుక్రవారం సందర్శించారు. కేంద్రాలలో మౌలిక సదుపా యాలను, రైతులు తరలించిన ధాన్యం నిల్వలను పరిశీలించారు. కాంటా సందర్భంగా ఒక్కో బస్తాలో ఎంత ధాన్యం తూకం చేస్తున్నారు, బస్తాలపై కొనుగోలు కేంద్రం వివరాలు, ధాన్యం రకం తదితర వివరాలను గమనించారు. రైస్ మిల్లుల వద్ద తరుగు పేరిట కోతలపై ఆరా తీయగా ఈ సీజన్లో ఇప్పటివరకు ఎక్కడ కూడా ఎలాంటి కోతలు



(మిగతా 2లో)

# ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి చెక్కుల పంపిణీ

## - ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ

**సూర్య కామారెడ్డి**

కామారెడ్డి నియోజకవర్గం పట్టణము లోని విద్యానగర్‌కు చెందిన ప్రియ శైలేష్ ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 60 వెలు 56 వెలు రెండు చెక్కులు వారికి పంపిణీ చేసిన ప్రభుత్వ సలహాదారులు మాజీ మంత్రి షబ్బీర్ అలీ పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ పార్టీ (మిగతా 2లో)



# లింబాద్రి గుట్ట హుండీ ఆదాయం లెక్కింపు

**సూర్య,భీమ్‌గల్**

2లో..





# నిబంధనలు తుంగలో తొక్కి అడ్డగోలుగా నిర్మాణాలు

**సూర్య, బీర్కూర్**
బీర్కూరు మండల కేంద్రంలో సెల్లర్ కు ఎలాంటి అనుమతులు లేకున్నా పలువురు సెల్లర్ నిర్మించడం గమనార్హం. ఇంత జరుగుతున్న సంబంధిత అధికారులు చలనం లేకపోవడం బట్టి చూస్తే అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒకరిని చూసి మరొకరు నిర్మాణాలు జోరుగా కొనసాగిస్తున్నారు.

**ఎన్ని అంతస్తులకు అనుమతి...**

బీర్కూరు మండల కేంద్రంలో జీ ప్లస్ 2 కు అంతస్తులకు మాత్రమే అనుమతి ఉండగా, అంతకుమించి ఎలాంటి అనుమతులు లేకుండా దర్జాగా ప్రధాన రహదారి పక్కనే నిర్మాణాలు చేపట్టడం పట్ల పలువురు సంబంధిత అధికారులు తీరుపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. అక్రమ నిర్మాణాలు కండ్లకు కనిపించిన అధికారులకు పట్టింపు లేదా అని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు వెంటనే చర్యలు చేపట్టి అక్రమంగా ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మించిన నిర్మాణాలను వెంటనే కూల్చివేయాలని, లేదంటే ఒకరిని చూసి మరొకరు మరిన్ని నిర్మాణాలు దర్జాగా చేపడతారని స్థానికులు పేర్కొంటున్నారు. నిబంధనలు తుంగలో తొక్కి అక్రమంగా నిర్మాణాలు చేపట్టిన వారిపై చర్యలు తీసుకుంటారా లేదా వేచి చూడాల్సిందే.

**బీర్కూరు కార్యదర్శి వివరణ :**

ఈ విషయమై బీర్కూరు కార్యదర్శి కి వివరణ కోరగా, ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపట్టిన వారికి నోటీసులు అందజేశామన్నారు. నిబంధనలను తుంగలో తొక్కి నిర్మాణాలు చేపట్టిన వారికి నోటీసులు అందజేయడంతో పాటు నిర్మాణాలను కూల్చివేస్తామన్నారు.



# జిల్లాలో 3.5లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ

(మొదటి పేజీ తరువాయి)

అమలు చేయడం లేదని రైతులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. రవాణ పరంగా కూడా ఎలాంటి ఇబ్బందులు లేవని, ధాన్యం లోడింగ్, అన్ లోడింగ్ సజావుగానే జరుగుతోందని సంతృప్తి వెలిబుచ్చారు. కొనుగోలు కేంద్రాలు వద్ద రైతులు నిరీక్షించకుండా క్రమపద్ధతిలో ధాన్యం బస్తాలను తూకం జరిపించాలని, వెంటదివెంట ఆన్లైన్ లో వివరాలు నమోదు చేయాలని కలెక్టర్ నిర్వాహకులను ఆదేశించారు. సన్న ధాన్యానికి సంబంధించి సంపూర్ణ వంటి రకాలను సైతం మండల వ్యవసాయ అధికారి ధృవీకరణతో ఫైన్ వెరైటీ కింద కొనుగోలు చేయవచ్చని సూచించారు. జిల్లాలో ఈసారి 670 కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం సేకరణ ప్రక్రియ వేగవంతంగా జరిపిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఇప్పటికే మూడున్నర లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి, నిర్దేశిత రైస్ మిల్లులకు తరలించామ న్నారు. నిర్ణీత గడువులో రైతులకు బిల్లుల చెల్లింపులు జరిగేలా పర్యవేక్షణ జరుపుతున్నామన్నారు. సన్నాలకు రూ. 500 చొప్పున బోనస్ డబ్బులు సైతం రైతుల బ్యాంకు ఖాతాలలో జమ అవుతున్నాయని వివరించారు. ఎలాంటి ఇబ్బందులకు తావులేకుండా జిల్లాలో ధాన్యం సేకరణ ప్రక్రియను సాఫీగా నిర్వహిస్తున్నామని అన్నారు. కలెక్టర్ వెంట ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్ తదితరులు ఉన్నారు.

## లింబాద్రి గుట్ట హుండీ ఆదాయం లెక్కింపు

**సూర్య,భీమ్గల్**
భీమ్గల్ మండలం లింబాద్రి గుట్ట హుండీ ఆదాయం శుక్రవారం లెక్కించారు. ఇటీవల ముగిసిన శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో భక్తులు సమర్పించిన కానుకల హుండీలను భీమ్గల్ లోని గ్రామాలయానికి తీసుకొని వచ్చారు. హుండీలను ఎండోమెంట్ అధికారులు, ఆలయ ధర్మకర్తల సమక్షంలో ఓపెన్ చేయడం జరిగింది. మొత్తం సాయంత్రం వరకు హుండీల లెక్కింపు కొనసాగింది.హుండీల ద్వారా 1485752, అన్నసత్రం హుండీల్లో 606315 ఆదాయం వచ్చింది. లెక్కించిన హుండీ ఆదాయం ఎండోమెంట్ అధికారులు ధ్రువీకరించి, స్థానిక ఆలయ బ్యాంకు ఖాతాలో జమచేసే ందుకు ఆలయ ధర్మకర్తలకు అప్పగించారు. లెక్కింపులో స్థానిక మహిళలు పాల్గొన్నారు.



## తెలంగాణ యూనివర్సిటీ భూములను రక్షించండి

**- పిడిఎస్ యు డిమాండ్**

**సూర్య, నిజామాబాద్ బ్యూరో**



కబ్జాకు గురైన తెలంగాణ యూనివర్సిటీ భూములను స్వాధీనం చేసుకొని యూనివర్సిటీ చుట్టూరా ప్రహరీగోడ నిర్మించుటకై తగు చర్యలు తీసుకోవాలని పిడిఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కర్క గణేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా అదనపు కలెక్టర్ కు పిడిఎస్ యు జిల్లా నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పిడిఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి గణేష్ మాట్లాడుతూ విద్యార్థులు, విద్యార్థి సంఘాలు, ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీలు 2006లో ఐక్యంగా పోరాడితే అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ యూనివర్సిటీ ఏర్పాటు చేసిందన్నారు. 574 ఎకరాల భూములను ప్రభుత్వం యూనివర్సిటీకి కేటాయించిందని తెలిపారు. వర్సిటీ భూముల్లో 54 ఎకరాలను తమ సొంత భూములని కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు తప్పుడు రికార్డులతో భూమిని కాజేయాలని చూసారని, విద్యార్థి ఉద్యమంతో అప్పటి మంత్రి సుదర్శన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ వరప్రసాద్ లు వెంటనే స్పందించి రియల్ ఎస్టేట్ వ్యాపారులకు వత్తాసు పలికిన ఎమ్మార్వో రవికుమార్ ను సస్పెండ్ చేసినట్లు వెల్లడించారు. ఈ భూములను దక్కించుకోవాలని రియల్ ఎస్టేట్స్ వ్యాపారులు కోర్టుకు వెళితే కోర్టు సైతం తెలంగాణ యూనివర్సిటీకి అనుకూలంగా తీర్పు ఇచ్చిందని గణేష్ గుర్తు చేశారు. వర్సిటీ చెందిన 54ఎకరాల భూమిని కబ్జాదారుల నుండి కాపాడి పూర్తిస్థాయిలో తెలంగాణ యూనివర్సిటీకి అప్పగించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంలో రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని యూనివర్సిటీ భూమిని పరిరక్షించేలా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఇందుకు జిల్లా కలెక్టర్ బాధ్యత తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు జిల్లా నాయకులు తరుణ్, మహేష్, సృజన్ తదితరులు పాల్గొన్నారు.

## సర్వే వివరాలను ఆన్లైన్లో తప్పులు లేకుండా నమోదు చేయాలి

**- మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్**

**సూర్య, ఎల్లారెడ్డి**
ఎల్లారెడ్డి మున్సిపాలిటీ కార్యాలయంలో సర్వే వివరాలను తప్పులు లేకుండా ఆన్లైన్లో నమోదు చేయాలని మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ శుక్రవారం డేటా ఎంట్రీ ఆపరేటర్లకు సూచించారు. మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ పరిధిలోని 12 వార్డులకు సంబంధించిన ఇంటింటి కుటుంబ సర్వే డేటా ఎంట్రీ ని చైర్మన్, మున్సిపల్ కమిషనర్ శ్రీహరి రాజుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డేటా ఎంట్రీ నీ తప్పులకు ఆస్కారం లేకుండా నమోదు చేయాలని అన్నారు. మొత్తం 12 మంది కంప్యూటర్ ఆపరేటర్లతో డేటా ఎంట్రీ నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ అల్లం శ్రీను, జంగం నీలకంఠం , గాదే తిరుపతి , ఎరుకల సాయిలు కంప్యూటర్ ఆపరేటర్ ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు



## ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి చెక్కుల పంపిణీ

(మొదటి పేజీ తరువాయి)

అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ రావ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పండ్ల రాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోనె శ్రీనివాస్, కౌన్సిలర్ అన్వర్ అహిమద్, గడ్డం చంద్రశేఖర్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు అధ్యక్షులు పంపరి లక్ష్మన్ పాల్గొన్నారు.




## గజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు అలుక కిషన్ కు దేశరత్న అవార్డు

**సూర్య, నిజామాబాద్ బ్యూరో**
నిజామాబాదు గజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు, సామాజిక కార్యకర్త అలుక కిషన్ కు ఉత్తమ అవార్డు లభించింది. సాంఘిక సంక్షేమానికి చేసిన విశేష కృషికి ప్రతిష్టాత్మక దేశరత్న అవార్డుతో సత్కరించబడ్డారు. నవంబర్ 21న ఢిల్లీలో జరిగిన వేడుకలో అవార్డును కిషన్ అందుకున్నారు. సామాజిక కార్యరంగంలో భారతదేశం యొక్క అత్యున్నత గుర్తింపులలో ఒకటి దివంగత గొప్ప సామాజిక కార్యకర్త శరతన్ టాటా జీ జ్ఞాపకార్థం అందించబడింది. ఈ అవార్డు ప్రదానోత్సవానికి ప్రముఖ మంత్రులు, బాలీవుడ్ తారలు, సామాజిక కార్యకర్తలు, పారిశ్రామికవేత్తలు, మేధావులు విశిష్ట సమావేశానికి హాజరయ్యారు. భారతదేశం అంతటా అట్టడుగు వర్గాల జీవితాలను మెరుగుపరచడంలో కిషన్ యొక్క తిరుగులేని నిబద్ధతను ప్రశంసించారు. రెండు దశాబ్దాల పాటు సాగిన అతని పని, విద్య, ఆరోగ్య సంరక్షణ స్థిరమైన అభివృద్ధిలో వివిధ కార్యక్రమాల ద్వారా వేలాది మందిని ప్రభావితం చేసిందని పేర్కొన్నారు. అభివృద్ధి బాటలో నడిపించిందన్నారు. ఈ సందర్భంగా కిషన్ మాట్లాడుతూ భారతదేశం యొక్క సామాజిక సవాళ్లను పరిష్కరించడంలో సమిష్టి చర్య యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెబుతూ తన గురువులు, సహచరులు తాను పనిచేసిన సంఘాలకు కిషన్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ గుర్తింపు తనది మాత్రమే కాదని, జీవితాలను మార్చడంలో నాతో పాటు పనిచేసిన ప్రతి వ్యక్తికి చెందినదని అన్నారు. దేశ్ రత్న అవార్డు, దిగ్గజ పరోపకారి రతన్ టాటా పేరు మీద దేశం యొక్క సామాజిక నిర్మాణానికి గణనీయమైన శాశ్వతమైన కృషి చేసిన వ్యక్తులను గౌరవించటానికి ప్రయత్నిస్తుంది. సామాజిక న్యాయం, సమాజ అభ్యున్నతికి అంకితమైన కొత్త తరం మార్పుదారులను ప్రేరేపించడం అవార్డు లక్ష్యమని నిర్వాహకులు పేర్కొన్నారు. కిషన్కు దేశ్ రత్న అవార్డు లభించడం సామాజిక మార్పులో భారతదేశం యొక్క ప్రముఖ స్వరంలో ఒకరిగా అసంఖ్యాక పేద వర్గాలకు ఆశాజ్యోతిగా అతని స్థానాన్ని మరింత పటిష్టం చేసిందన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి

**- అదనపు కలెక్టర్ వి.విక్టర్**

**సూర్య, కామారెడ్డి**
విద్యార్థులకు నాణ్యమైన రుచికరమైన భోజనం అందించాలని అదనపు కలెక్టర్ వి.విక్టర్ అన్నారు. శుక్రవారం తాడ్వాయి జిల్లా పరిషత్ హైస్కూల్ ను ఆయన సందర్శించారు. మధ్యాహ్నం భోజన పథకం క్రింద విద్యార్థులకు అందించే భోజనం శుభ్రంగా, నాణ్యతగా, రుచికరమైన భోజనం పెట్టాలని అన్నారు. బియ్యం, పప్పులు, కూరగాయలు ఒకటికి రెండు సార్లు కడగాలని తెలిపారు. వంట వండే సమయంలో ఏమైనా అందులో పడకుండా ఎప్పటికప్పుడు మూతలు పెట్టాలని, వంట తయారు చేసే సమయంలో జాగ్రత్తలు పాటించాలని వంటలు తయారు చేసే కుక్ లకు తెలిపారు. చేతులను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకొని తయారుచేసే వంటకాలలో ఎలాంటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులకు భోజనం అందించే సమయానికి ముందు వార్డెన్ ఆ వంటకాన్ని రుచి చూడాలని తెలిపారు. ఆయన వెంట హెడ్ మాస్టర్ శ్రీనివాస్ ఉన్నారు.



# అక్రమ ఇసుక రవాణాకు తెరలేపిందే బి.ఆర్.ఎస్

**సూర్య, భీమ్‌గల్**



అక్రమ ఇసుక రవాణాకు తెర లేపిందే బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, అడ్డగోలు అక్రమ ఇసుక రవాణా చేసింది మీ హయంలోనేనని భీమ్‌గల్ మండల కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ బొదిరే స్వామి ఆరోపించారు. శుక్రవారం అయన పార్టీ ఆఫీస్ లో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డబుల్ బెడ్ రూం, వంద పడక ఆసుపత్రి, భగీరథ పనుల పేరు మీద దంపులు పోసి హైదరాబాద్ తరలించారని ఆరోపించారు. అధికారంలో ఉన్నప్పుడు గుండాల్లా ప్రవర్తించి రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని, మీరు అధికారంలోకి వస్తే మహిళలకు రక్షణ కరువైతుందనే మిమ్మల్ని ప్రజలు ప్రతిపక్షంలో కూర్చోబెట్టారని పేర్కొన్నారు. బాల్కొండ తో పాటు రాష్ట్రమంతా అవినీతి జరిగిందని, పర్సెంటెజీల పేరిట మీ నాయకుడు అడ్డగోలు అవినీతికి పాల్పడ్డారన్నారు. అడ్డగోలుగా సంపాదించిన పైసలు పంచి గత ఎన్నికల్లో గెలిచారన్నారు. బాల్కొండ కాంగ్రెస్ ఇంచార్జ్ ముత్యాల సునిల్ కుమార్ మచ్చలేని నాయకుడని ఆయన అవినీతి అంటేనే ఆమడ దూరం ఉండే వ్యక్తి అని అన్నారు. అలాంటి వ్యక్తి పై దుష్ప్రచారం చేస్తే ఊరుకొనేది లేదన్నారు. మానాల మోహన్ రెడ్డి 18 ఏండ్ల కింద వై ఎస్ హయంలో మారుమూల గ్రామమైన మానాలలో రోడ్ డివైడర్, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేసారని గుర్తు చేశారు . అలాంటి వ్యక్తి పై కుడా ఇష్టరీతినా మాట్లాడడం హాస్యాస్పదమని అయన ఏద్దేవా చేశారు. భీంగల్ ను అభివృద్ధి చేసినం అని సంకలు గుద్దుకుంటున్న మీరు సర్పంచ్ లకు ఎందుకు బిల్లులు చెల్లించలేదని ప్రశ్నించారు. ఈ నియోజకవర్గం లో రూ. 300 కోట్లు ఎందుకు పెండింగ్ పెట్టారన్నారు . 6 నెలలు ఎలక్షన్ పీరియడ్ పోను కాంగ్రెస్ మిగితా 5 నెలల పాలనలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, గృహజ్యోతి ఉచితంగా విద్యుత్, పది లక్షల ఉచిత ఆరోగ్యశ్రీ,రూ. 450 లకే సిలెండర్, రైతు ఋణ మాఫీ, ధాన్యం కు బోనస్, 7.5 ఉద్యోగాల కల్పనలు చేయడం జరిగిందన్నారు. ఇంకా మహిళలకు రూ. 2500 పెన్షన్, రైతుబంధు ఇవ్వాల్సి ఉంది అవి వచ్చే నెలలో మొదలైతాయని తెలిపారు. ఇచ్చిన హామీల విషయంలో బహిరంగ చర్చకు మేము సిద్ధమని, మీ 10 సంవత్సరాల పాలనలో ఏది సరిగా నిర్వహించలేదన్నారు. మీ 10 సంవత్సరాలనుండి ఏం చేసారో మేము 11 నెలల్లో ఏం చేసామో ప్రజలకు తెలుసునని, చౌకబారు మాటలు మాట్లాడితే ఊరుకొనేది లేదని స్పష్టం చేశారు. ఈ ప్రెస్ మీట్ లో కాంగ్రెస్ మండల నాయకులు జేజే నర్సయ్య, కుంట రమేష్, అనంత్ రావు, మూడేడ్ల ఆశోక్, కల్పన, గంగామణి, దోనుకంటి రాజేష్, రాజేశ్వర్, సతీష్, విక్రమ్, వంశీ, దినేష్, గంగాధర్, సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర కుటుంబ సర్వే ఆన్ లైన్ నమోదు ప్రక్రియను తప్పులు లేకుండా చేపట్టాలి

**- మండల ప్రత్యేక అధికారిణీ రత్నం**

**సూర్య నాగిరెడ్డి పేట్**



సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ను కంప్యూటర్ ఆపరేటర్లు ఎలాంటి తప్పులు లేకుండా ఆన్ లైన్ లో నమోదు చేయాలని మండల ప్రత్యేక అధికారిణీ రత్నం సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్లు చేపడుతున్న ఆన్ లైన్ ప్రక్రియను రత్నం, స్థానిక ఎంపీడీవో ప్రభాకర్ చారి తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే వివరాలను ఎలాంటి తప్పులు లేకుండా సేకరించిన డేటాను ఉన్నది ఉన్నట్లుగా ఆన్ లైన్ లో నమోదు చేయాలని సూచించారు. కుటుంబ సభ్యుల వివరాలను ఆన్ లైన్ నమోదు ప్రక్రియలో ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆన్ లైన్ చేసే సమయంలో ఏమైనా ఇబ్బందులు ఉంటే అధికారుల దృష్టికి తీసుకువచ్చి నివృత్తి చేసుకోవాలన్నారు. అనంతరం కంప్యూటర్ ఆపరేటర్లతో సమీక్ష సమావేశం నిర్వహించి కుటుంబ సర్వే ఆన్ లైన్ ప్రక్రియ పై పలు సలహాలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రభాకర్ చారి, సూపర్ వైజర్లు ఉన్నారు.

## పీఎంఎఫ్ఎం పథకంలో 35 శాతం సబ్సిడీ

**సూర్య ,భీమ్‌గల్**




ప్రధానమంత్రి ఫైనాన్స్ మైక్రో ఎన్వొల్మెంట్ పథకం లో ఋణ లబ్ధిదారులకు 35 శాతం సబ్సిడీ లభిస్తుందని డిస్ట్రిక్ట్ ప్రాజెక్ట్ మేనేజర్ మారుతి అన్నారు. శుక్రవారం పీఎంయఫ్ఎం ఈ పథకం కింద ఋణం తీసుకొన్న లబ్ధిదారులకు ఇందిరా క్రాంతి పథం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహనా ప్రోగ్రాంకు ముఖ్య అతిథిగా హాజరైన లబ్ధిదారులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ పథకం ద్వారా చిన్న తరహా ఆహార ఉత్పత్తుల తయారీదారులకు వర్తిస్తుందన్నారు. ఈ పథకం లో రూ. 1లక్ష ఋణం తీసుకొన్నవారికి 35 శాతం ఋణం సబ్సిడీ వస్తుందని తెలిపారు. ఈ పథకం ద్వారా రూ. 50 లక్షల వరకు సబ్సిడీతో ఋణం పొందవచ్చని తెలిపారు . ఈ పథకం ద్వారా గానుగా నూనెల మిల్లు, దాల్ మిల్లులు, పిండి గిర్నీలు, అల్లం ఎల్లి మిషన్ లు ఏర్పాటు చేసుకోవచ్చునన్నారు. ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని డీపీఎం సూచించారు . ఈ కార్యక్రమంలో ఏపీఎం రవీందర్, సీసీలు కుంట శ్రీనివాస్, నరేష్, రఘుపతి, గంగాదర్, భాస్కర్, గంగ లలిత, ముత్యం, గణేష్, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

## ఫ్లెక్సీల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి

**సూర్య, భీమ్‌గల్**



భీమ్‌గల్ మున్సిపల్ కేంద్రంలో అన్ని పార్టీల నాయకులు, ఇతరులు ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడానికి మున్సిపల్ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని మున్సిపల్ కమీషనర్ వై. రామకృష్ణ ఆదేశించారు. ప్రధాన రహదారి తో పాటు డివైడర్ మధ్యలో ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంబాలకు వివిధ పార్టీలకు చెందిన నాయకులు ఏర్పాటు చేస్తున్న ఫ్లెక్సీల వలన ప్రమాదాలు వాటిల్లుతున్నాయని పేర్కొన్నారు. ప్రజల నుండి వస్తున్న పిర్యాదుల మేరకు మున్సిపల్ ప్రకటన విడుదల చేయడం జరుగుతుందని కమీషనర్ తెలిపారు. డివైడర్ మధ్యలో ఉన్న పోల్స్ కు ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం వలన పోల్స్ కు ఉన్న విద్యుత్ దీపాలు మరమ్మతు చేయడానికి ఆస్కారం లేకుండా అవుతుందన్నారు. ఇప్పటికే ఉన్న ఫ్లెక్సీ లు తొలగించాలని, భవిష్యత్తు లో ఫ్లెక్సీల ఏర్పాటు కు అనుమతి తప్పనిసరి అని చెప్పారు. ఎవరైనా మున్సిపల్ నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని కమీషనర్ హెచ్చరించారు.

## ఇంటింటా జ్వర పీడిత పై సర్వే

**సూర్య రెంజల్**




గ్రామాలలో జ్వర పీడిత పై ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని చేపట్టినట్లు మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ వెంకటేశ్వరరావు, ఆరోగ్య విస్తీర్ణ అధికారి రవీందర్ తెలిపారు. శుక్రవారం రెంజల్ మండలంలోని బోర్గం గ్రామంలో డెంగ్యూ పాజిటివ్ కేసు నమోదు కావడంతో, ఆరోగ్యశాఖ సిబ్బంది అప్రమత్తమై ఇంటింటికి జ్వర పీడిత లో ఉన్న వారి సర్వే చేస్తూ రక్త నమూనాలు సేకరిస్తున్నారు. అనంతరం ప్రభుత్వ ప్రైమరీ పాఠశాలలో విద్యార్థులకు దోమల నివారణ మందు పైరిత్రం పిచికారి చేయించడం, దోమల నివారణ పట్ల అవగాహన కల్పించడం జరిగినదని తెలిపారు. తగు సలహాలు సూచనలు చేస్తూ అవగాహన కల్పించారు. ఆరోగ్య కార్యకర్తలు మంజుల, రాధిక, ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు పుష్పలత, ఉపాధ్యాయులు సుజాత, భారతి, పాల్గొన్నారు.

## జాతీయ రహదారిపై పోలీసుల వాహన తనిఖీలు

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్ర శివారులోని 44వ జాతీయ రహదారిపై శుక్రవారం పోలీసులు వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా రెండవ ఎస్సై రామచందర్ నాయక్ ఆధ్వర్యంలో వాహన తనిఖీలు చేపట్టారు. వాహనాలపై ఉన్న చాలాన్లను వెంటనే చెల్లించాలని వాహనదారులకు అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, వాహనానికి సంబంధించిన పత్రాలు కచ్చితంగా దగ్గర ఉంచుకోవాలని, రోడ్డు నియమా నిబంధనలు పాటించాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు వాహనదారులు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## కాంగ్రెస్ నాయకుల చిత్రపటాలకు పాలాభిషేకం

**సూర్య ఎడపల్లి**



నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం పోచారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు రైతులతో కలసి సీఎం రేవంత్ రెడ్డి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేసారు. అదేవిధంగా బాణా సంచా పేల్చి, మిఠాయిలు పంచుకొని ఈ కార్యక్రమాన్ని ఉత్సాహంగా జరుపుకున్నారు. సన్న రకాల వడ్లకు 500 రూపాయల బోనస్ రైతుల ఖాతాల్లో జమ చేసిన సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించామని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం మాట నిలబెట్టుకుందని, రైతులు భవిష్యత్తులో ఇంకా మంచి సహాయాలు, సంక్షేమం కోసం ఆశాభావం వ్యక్తం చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ శ్రేణుల తెలిపారు. ఈ కార్యక్రమంలో నీరడి రవికుమార్, జక్కు చిట్టిబాబు, గోవింద్ రెడ్డి కట్ట లక్ష్మన్, కోల విజయ్ చందర్,బజానోళ్ల గంగారాం,సుంకరి సుదర్శన్,జక్కు రాజకుమార్,దండెం సాయిలు (కుమార్ ),కట్ట చిన్న లాస్మయ్య,బెజ్జంకి కొమురయ్య , వాయు కుమార్,కట్ట సుదర్శన్ , తాడేం అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవం సందర్భంగా బోనాలు

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి పుట్ట ఎల్లమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం ఎల్లారెడ్డి గౌడ సంఘం అధ్యక్షులు బాలకిషన్ గౌడ్ అధ్యక్షతన బోనాల పండుగ ను శుక్రవారం నిర్వహించారు. అమ్మవారికి నైవేద్యాలు ,వస్త్రాల సమర్పించారు అనంతరం అమ్మవారికి మహిళలు బోనాలు ఎత్తుకొని ఎల్లమ్మ తల్లి నీ కీర్తిస్తూ బోనాలు తీశారు ఎల్లారెడ్డి పట్టణంలో అందరికీ అష్టైశ్వర్యాలు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని పాడి పంటలు బాగుండాలని, అందరి కోరికలు నెరవేరాలని అమ్మవారికి మొక్కుకున్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మత్తా మాల ప్రశాంత్ గౌడ్, పామయ్య గారి ప్రతాప్ గౌడ్, ఈశ్వర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్ సుదర్శన్ గౌడ్, పసునూరి సిద్ధి రామ గౌడ్, సతీష్ గౌడ్ రమేష్ గౌడ్, శ్యామ్ గౌడ్, వేణు గౌడ్ వెంకట్ గౌడ్ ,రామా గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## అర్థశాస్త్ర పితామహుడు ఆకుల సుధాకర్ రచించిన పుస్తకావిష్కరణ

**సూర్య కామారెడ్డి**




కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అర్థశాస్త్ర అధ్యాపకులుగా పనిచేస్తున్న డాక్టర్ ఆకుల సుధాకర్ అసోసియేట్ ప్రొఫెసర్ రచించిన ఇండియాన్ డిజిటల్ ఎకానమీ గ్రోత్, చాలెంజెస్ అండ్ ఫ్యూచర్ ప్రాస్పెక్ట్స్ అనే పుస్తకమును కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె విజయ్ కుమార్ ఆవిష్కరించినారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ డాక్టర్ ఏ సుధాకర్ అర్థశాస్త్రంలో పరిశోధన చేస్తూ ఇప్పటికే అనేక వ్యాసాలను రచించడం జరిగినదని అవి అర్థశాస్త్రాన్ని అభ్యసిస్తున్న విద్యార్థులకు మరియు పరిశోధకులకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని తెలియజేస్తూ డాక్టర్ ఏ సుధాకర్ ను ప్రత్యేకంగా అభినందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కె కిష్టయ్య, అకాడమీక్ కోఆర్డినేటర్ విశ్వప్రసాద్, ఐక్యూ ఏసి కోఆర్డినేటర్ జయప్రకాష్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ దినకర్, డాక్టర్ కే గణేష్ డాక్టర్ పి రాజ గంభీర్ రావు, రాములు, రాజేందర్ మరియు శ్రీనివాస్ మొదలగువారు పాల్గొనడం జరిగింది.

## ఎల్ఓసి ఇప్పించిన ఎమ్మెల్యే

**సూర్య మాక్లూర్**



ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డీ సీఎంఆర్ఎఫ్ ద్వారా మాక్లూర్ మండలం మెట్ పల్లి గ్రామానికీ చెందిన గుండారం చందు కు 3 లక్షల ఎల్ఓసీ ఇప్పించడం జరిగింది. బాధిత కుటుంబానికి బీజేపి నాయకుడు ముప్ప గంగారెడ్డి చెక్కును అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డీ కీ కృతజ్ఞతలు తెలిపారు.

# జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో 25న చలో బీసీల సమరభేరి

## - లక్షలాదిగా బీసీలు తరలి రావాలి - కేంద్ర ప్రభుత్వం బీసీ వ్యతిరేక వైఖరి మార్చుకోవాలి.

## - జాతీయ బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు చింతల శంకర్ నేత

సూర్య ఎల్లారెడ్డి

ఈనెల 25న జాతీయ అధ్యక్షుడు మాజీ రాజ్య సభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో చలో బీసీల సమరభేరి కార్యక్రమం ను హైదరాబాద్లోని రవీంద్ర భారతి వేదికను చేసుకొని బీసీల హక్కుల గురించి ప్రసంగిస్తారని అణగారిన బీసీలు అన్ని మండల కేంద్రాల నుండి గ్రామాల నుండి వేలాదిగా లక్షలాదిగా తరలిరావాలని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కామారెడ్డి జిల్లా బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు చింతల శంకర్ నేత ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో ఆయన గృహంలో శుక్రవారం మాట్లాడారు, 75 కోట్ల



బీసీ ప్రజానీకానికి బడ్జెట్ కేవలం రెండు వేల కోట్లేనా , 75 కోట్ల బీసీ ప్రజానీకానికి ఒక్క మంత్రిత్వ శాఖ లేదా కేంద్ర ప్రభుత్వం బిసి వ్యతిరేక వైఖరిని మార్చుకోవాలని ఆయన ఈ సందర్భంగా ఆగ్రహం వ్యక్తం చేశారు కేంద్ర ప్రభుత్వం జనగణలో కులగనన చేపటడానికి అంగీకరించకుండా బీసీ వ్యతిరేక చర్యలకు పాల్పడు తుందని బిజెపి పార్టీలో ఉన్న బీసీ నాయకులు అందరూ కేంద్ర ప్రభుత్వం పై వ్యక్తిని పెంచాలని ఆయన కోరారు బిసి కులాల అభివృద్ధికి చర్యలు తీసుకో వాల్సిన చారిత్రాత్మక సమయం ఆసన్నమైంది ఈ ప్రజాస్వామ్య దేశంలో బీసీ కులాలకు అన్ని రంగాలలో వాటా ఇచ్చే సమయం ఆసన్నమైంది ఇంకా ఈ కులాలను మోసం చేసి వంచించే ఆలోచనలను విరమించుకోవలసిన వలసిందిగా పాలకులకు ఒక హెచ్చరికగా మిగిలిపోవాలి అని అన్నారు ఈ దేశ సంపదలు అధికారంలో వాటా ఇవ్వరా ఇదేమిటి అటవీకంగాయం ఇన్ని సంవత్సరాలు ఈ బీసీ కులాలకు అన్యాయం చేశారు ఇంకా అన్యాయం చేయడానికి ప్రయత్నిస్తున్నారు దేశంలోని 70 కోట్ల మంది బీసీ కులాలకు అభివృద్ధి చేయకపోతే ఈ దేశం అభివృద్ధి దేశంగా ఎలా రూపుదిద్దుకుంటుంది అని ఆయన అన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

సూర్య, భీమ్‌గల్



మండలంలోని పిప్రి లో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు. పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు పతాని జేమ్స్ చేతుల మీదుగా భగవాన్ దాస్, లోక్కిడి పెద్ద నారాయణ కు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరు అయిన చెక్కులు అందజేశారు. సీఎంఆర్ఎఫ్ ద్వారా చెక్కులు మంజూరు కు కృషి చేసిన బాల్కొండ నియోజకవర్గం బాధ్యులు ముత్యాల సునిల్ కుమార్ తో పాటు సహకరించిన స్థానిక నాయకులకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు గొల్ల మల్లేష్, గుర్జికింది రంజిత్, కొమన్పల్లి రాజగంగారాం, గుండ్ల హరీష్, ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు.

# చెకుముకి టాలెంట్ టెస్ట్‌లో గెలుపొందిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు

సూర్య ఎల్లారెడ్డి,



ఎల్లారెడ్డి మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో చెకుముకి టాలెంట్ టెస్ట్ ను గురువారం నిర్వహించారు. ఫిజికల్ సైన్స్ అండ్ బయోలాజికల్ సైన్స్ ఉపాధ్యాయబృందం ఆధ్వర్యంలో మండలంలోని వివిధ పాఠశాలల విద్యార్థులకు చెకుముకి టాలెంట్ టెస్ట్ ను ఎంఈఓ ఏ. వెంకటేశం అధ్య క్షతన నిర్వహించారు. ఈ టాలెంట్ టెస్టులో గెలుపొందిన ఎల్లారెడ్డి మండల స్థాయి టాలెంట్ టెస్టులో ఆంగ్ల మాధ్యమంలో జెడ్ పి హెచ్ ఎస్ మత్త మాల విద్యార్థులు, తెలుగు మాధ్యమంలో జెడ్



పి హెచ్ ఎస్ గర్ల్స్ ఎల్లారెడ్డి పాఠశాల విద్యార్థులు గెలుపొందారు. గెలుపొందిన విద్యార్థులకు ఎంఈఓ ఏ. వెంకటేశం ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో శివ, నర్సింహారావు జిహెచ్ఎం, ఉపాధ్యాయులు లింగమూర్తి, దేవదాస్, దేవేం దర్, హనుమంత్ రెడ్డి, నాగరాజు,రాజశేఖర్,బాలకిషన్,సుభాష్, సురేష్ గౌడ్, నరేష్, శ్రీనివాస్, విజయ్, శిల్ప పాల్గొన్నారు.

# ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

సూర్య రెంజల్

రైతులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడమే కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క లక్ష్యమని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మాజీ ఎంపీపీ మోబిన్ ఖాన్ అన్నారు. శుక్రవారం రెంజల్ మండలంలోని సాటాపూర్ చౌరస్తాలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, మాజీమంత్రి,బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకాన్ని కాంగ్రెస్ నాయకులు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సరంలోపు రైతులకు రుణమాఫీ తో పాటు వరి ధాన్యానికి మద్దతు ధరతో పాటు, 500 రూపాయలు బోనస్ ఇస్తామన్న మాటను నిలబెట్టుకున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వంకే దక్కుతుందన్నారు. రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, రైతులకు 500 బోనస్ అందజేసిన సందర్భంగా మండలంలోని రైతులు హర్షం వ్యక్తం చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ జిల్లా నాయకులు గుజ్జుల సాయరెడ్డి,సాయిబాబాగౌడ్, జావిదొద్దీన్ ధనుంజయ్, ఓడ్డెక్క మోహన్, గంగ కృష్ణ, సొసైటీ చైర్మన్ మొహీనుద్దీన్,డైరెక్టర్లు అంజయ్య,శ్రీనివాస్, కిషన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు, మండల అధ్యక్షుడు ఎం ఎల్ రాజు, సురేందర్ గౌడ్, ఓబిసి మండల అధ్యక్షుడు లచ్చవార్ నితిన్, కాంగ్రెస్ యూత్ మండల అధ్యక్షులు,కార్యదర్శి కార్తీక్ ,కిరణ్, నాయకులు సాయిలు, సల్మాన్,రాకేష్, చౌకత్, కృష్ణ, రామచందర్, సురేష్, ఖదీర్, గంగాధర్, పోచయ్య, వినోద్, రవి, హన్మండ్లు, వెంకట్, సమీ, సద్దాం, సాయిలు, ఆనంద్,రాజు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



# కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన అడిషనల్ కలెక్టర్

సూర్య, లింగంపేట్



కొనుగోలు కేంద్రాల్లో తూకం వేగ వంతం చేయాలని కామారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ విక్టర్ అధికారు లకు సూచించారు.ఆయన శుక్ర వారం లింగంపేట్ మండల కేంద్రంలోని కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ రైతుల వద్ద కొనుగోలు చేసిన ధాన్యం లారీ ఎక్కించిన వెంటనే ట్యాబ్ లో వివరాల నమోదు చేయాలన్నారు. రైతులకు ఇబ్బందులు పెట్టకుండా తొందరగా డబ్బులు పడేటట్టు చూడాలని తెలిపారు.వీరి వెంట తహసిల్దార్ నరేందర్,సీఈవో పెంటయ్య, సెంటర్ ఇన్చార్జ్ పురుషోత్తం సహాయక సిబ్బంది ప్రశాంత్,సందీప్ గ్రామ రైతులు పాల్గొన్నారు

# ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా వ్యాసరచన పోటీలు

సూర్య బిక్కనూర్



ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం డిసెంబర్ 1వ తేదీ సందర్భంగా, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని స్థానిక బి టి ఎస్ చౌరస్తా వద్ద ఉన్న తెలంగాణ యూనివర్సిటీ పరిధిలోని దక్షిణ ప్రాంగణంలో శుక్రవారం ఎన్ఎస్ఎస్ సహకారంతో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ 5,6 వ యూనిట్ ల ఆఫీసర్ లు డాక్టర్ అంజయ్య, డాక్టర్ హరిత మాట్లాడుతూ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా పోటీలు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఎయిడ్స్ వ్యాధి నియంత్రణ,నివారణ పై అవగాహన కొరకు ఈ వ్యాస రచన పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు డిసెంబర్ ఒకటి తేదిన జరిగే సభలో బహుమతులు అందజేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ మోహన్ బాబు, విద్యార్థులు పాల్గొన్నారు.

# స్పెషలాఫీసర్ ఇతర సిబ్బందిని వద్దని విద్యార్థుల ఆందోళన

సూర్య దోమకొండ

కామారెడ్డి జిల్లాలోనిదోమకొండ మండల కేంద్రంలోనికేజీబీవీ విద్యార్థుల నిరసన ఆందోళన కొత్తగా బీబీపేట నుంచి వచ్చిన స్పెషల్ ఆఫీసర్ మంగమ్మ మరో ముగ్గురు సిబ్బంది దోమకొండ కేజీబీవీ లో వద్దని వాళ్లను పంపించాలని విద్యార్థినిలు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. కొత్తగా వచ్చిన వాళ్లను పంపించే వరకు ఆహారం తీసుకోమని ఎంఈఓ విజయ కుమార్ కు నిరసన వ్యక్తం చేశారు. డిఇఓ ఇతర జిల్లా అధికారులతో



మాట్లాడి కొత్తగా బిబిపేట నుంచి వచ్చిన ఎస్ఓ ముగ్గురు సిబ్బందిని వచ్చిన వారిని పంపిస్తానని ఎంఈఓ హామీ ఇచ్చిన విద్యార్థినులు నిరసన కొనసాగిస్తున్నారు.

# నేడు విద్యుత్ సరపారలో అంతారాయం

## - ఇంచార్జీ ఏ ఈ వెంకట స్వామి

సూర్య ఎల్లారెడ్డి

శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందనిఏ.ఈ వెంకట స్వామి శుక్ర వారం ఒక ప్రకటనలో తెలిపారు,శనివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1.00 గంటల వరకు విద్యుత్ సరఫరాలో ఎల్లారెడ్డి టౌన్ , పెద్దరెడ్డి, మత్తమల్ గ్రామాల పరిధిలోని 33/11 కేవీ గ్రామాల్లో విద్యుత్ నిలిపి వేయడం జరుగుతోందనీ అందుకు విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు. రోడ్డు వెడల్పు పనుల్లో భాగంగా విద్యుత్ సరఫరా నిలిపి వేయడం జరుగుతోందని ఏ ఈవెంకట స్వామి తెలిపారు. విద్యుత్ గృహ,గృహేతర వినియోగదారులు సహకరించ గలరని ఒక ప్రకటనలో పేర్కొన్నారు

# బాధితుడిని పరమర్శించిన మాజీ మున్సిపల్ చైర్మన్

సూర్య ఎల్లారెడ్డి



ఎల్లారెడ్డి మండలంలోని అన్నసాగర్ గ్రామానికి చెందిన గడ్డ లక్ష్మణ్ గురు వారం రాత్రి హాసన్ పల్లి గ్రామం వద్ద ద్విచక్రవాహనం పై నుండి క్రింద పడి గాయాపడగా, వూటా వుటిన ఆసుపత్రి లో అడ్మిట్ చేసిన విషయంతెలుసు కున్న వెంటనే మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ అదే రోజు రాత్రి ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని వెంకటేశ్వర సూపర్ స్పెషాలిటీ హాస్పి టల్లో ఉన్న బాధితుడిని పరామర్శించి ధైర్యం కల్పించారు.అలాగే ఆసుపత్రి వైద్యులు, డాక్టర్ నాగేశ్వర రావు తో బాధితుడి పరిస్థితి గురించి అడిగి తెలుసుకుని బాధితుడి బీద కుటుంబం, ఆర్థిక పరిస్థితి గురించి వివరించారు, మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ఆయనతో పాటు తిమ్మారెడ్డి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, ఎల్లారెడ్డి మండల యూత్ ఉపాధ్యక్షులు కిరణ్, అన్నసాగర్ యూత్ ఉపాధ్యక్షులు మహేష్ తదితరులున్నారు.

# రెండు గంటల పాటు విద్యుత్ అంతరాయం

సూర్య ఎడపల్లి,

నేడు శనివారం ఎడపల్లి విద్యుత్ సబ్ డివిజన్ పరిధిలో గల బోధన్ రూరల్ సంఘం, కల్దుర్కి, ఎడపల్లి మండలం మంగళ్ పాడ్, రెంజల్ మండలం తాడి బిలోలి, గ్రామాలలో విద్యుత్ మరమ్మత్తు ల కోసం మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు రెండు గంటల పాటు విద్యుత్తును నిలిపివేయనున్నట్లు ఎడపల్లి విద్యుత్ సబ్ డివిజన్ ఏ డి ఈ ప్రభాకర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా ప్రజలు సహకరించాల్సిందిగా కోరారు

# సుభాష్ రెడ్డికి కాంగ్రెస్ హై కామండ్ షోకాజ్ నోటిస్

సూర్య కామారెడ్డి,

పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినందుకు కాంగ్రెస్ నాయకులు వడ్డేపల్లి సుభాష్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ షోకాజ్ నోటీసులు జారీ చేసింది. పార్టీ క్రమశిక్షణ సంఘం చైర్మన్ బి.చిన్నారెడ్డి ఈ మేరకు ఎల్లారెడ్డికి చెందిన కాంగ్రెస్ నాయకులు సుభాష్ రెడ్డికి శుక్రవారం షోకాజ్ నోటీసులు జారీ చేశారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ విభజించు పాలించు సూత్రాన్ని చేస్తున్న మీపై ఎందుకు చర్యలు తీసుకోవద్దో తెలుపాలని నోటీసులో పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీ పథకాలపై ప్రజల్లో వ్యతిరేకత వచ్చే విధంగా చేస్తున్న సుభాష్ రెడ్డిపై చర్యలు తీసుకునే విధంగా కాంగ్రెస్ నాయకులు ఫిర్యాదు చేశారు. ఇటీవల మహారాష్ట్ర ఎన్నికల సందర్భంగా అక్కడ కాంగ్రెస్ క్యాడర్ మనోభావాలను దెబ్బతీసే విధంగా సుభాష్ రెడ్డి వ్యవహరించిన తీరుపై ఫిర్యాదు చేయడంతో ఈ మేరకు పీసీసీ ఆదేశాల మేరకు క్రమశిక్షణ సంఘం నోటీసులు జారీ చేసింది. వారం రోజుల్లో జవాబు ఇవ్వాలని లేకపోతే చర్యలు ఉంటాయని నోటీసులో పేర్కొన్నారు.